TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 51

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత


TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com EVENING EDITION

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శుక్రవారం 31 మే 2024 | పేజీలు 5

# రైటర్స్ చెప్పిందే రైట్

## కరీంనగర్ జిల్లాలో డాక్యుమెంట్ రైటర్లదే హవా




(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

కరీంనగర్ జిల్లా అంటేనే రియల్ వ్యాపారానికి పెట్టింది పేరు. ఇక్కడ జరుగుతున్న రిజిస్ట్రేషన్లు ఎక్కడా కనిపించవు. జిల్లా నుంచి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ శాఖకు కోట్లాది రూపాయల ఆదాయం వెళ్తుంది. అయితే.. రిజిస్ట్రేషన్ శాఖలో మాత్రం డాక్యుమెంట్ రైటర్ల హవానే నడుస్తోంది. జిల్లా కేంద్రంలో చూస్తే పదుల సంఖ్యలో డాక్యుమెంట్ రైటర్స్ ఉన్నారు. వారిలో కొంత మంది ఏది చెబితే దానికి రైట్ చెప్పడం రిజిస్ట్రేషన్ అధికారుల పని. ఫలానా రైటర్ నుంచి డాక్యుమెంట్ వచ్చిందంటే కనీసం దాని పూర్వపరాలు చూడకుండానే.. ఆ ల్యాండ్‌పై ఏవైనా ఇష్యూస్ ఉన్నాయా అని తెలుసుకోకుండానే సంతకం పెట్టిచ్చి ఇస్తారు. ఒక్కొక్కరు దశాబ్దాల కాలం నుంచి ఇక్కడే పాతుకు పోయి ఉన్నారు. దాంతో రిజిస్ట్రేషన్ ఆఫీసులోకి ఏ అధికారి వచ్చిన కూడా వారిని మచ్చిక చేసుకోవడం.. వారితో పర్సంటేజీ మాట్లాడుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. మరోవైపు.. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రియల్టర్లకు అడ్డాలుగా మారాయి.

మిగతా 2

- రియల్టర్లకు వంత పాడుతున్న రైటర్లు
- ఎన్ని లొసుగులున్నా డాక్యుమెంట్ రెడీ
- రిజిస్ట్రేషన్ ఆఫీసులోనూ వీరు చెప్పిందే వేదం
- ఒక్కసారి డాక్యుమెంట్ రెడీ అయ్యాక సంతకం పెట్టాల్సిందే..
- వైట్ కాలర్ నాయకులకు రైటర్ల పెద్దపీట

# బీర్ బనేగా నయా దందా

మిగతా 3

- బీరు బాబుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్నా బెల్టు షాపులు
- ఒక్కో బీరుకు 50 నుండి 80 వసూలు
- ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్న యజమానులు
- చూసీచూడనట్లు వవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ..?



# రైటర్లు చెప్పిందే రైట్

**కరీంనగర్ జిల్లాలో డాక్యుమెంట్ రైటర్లదే హవా**

**రియల్టర్లకు వంత పాడుతున్న రైటర్లు**

**ఎన్ని లొసుగులున్నా డాక్యుమెంట్ రెడీ**

**రిజిస్ట్రేషన్ ఆఫీసులోనూ వీరు చెప్పిందే వేదం**

**ఒక్కసారి డాక్యుమెంట్ రెడీ అయ్యాక సంతకం పెట్టాల్సిందే..**

**వైట్ కాలర్ నాయకులకు రైటర్ల పెద్దపీట**

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

కరీంనగర్ జిల్లా అంటేనే రియల్ వ్యాపారానికి పెట్టింది పేరు. ఇక్కడ జరుగుతున్న రిజిస్ట్రేషన్లు ఎక్కడా కనిపించవు. జిల్లా నుంచి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ శాఖకు కోట్లాది రూపాయల ఆదాయం వెళ్తుంది. అయితే.. రిజిస్ట్రేషన్ శాఖలో మాత్రం డాక్యుమెంట్ రైటర్ల హవానే నడుస్తోంది. జిల్లా కేంద్రంలో చూస్తే పదుల సంఖ్యలో డాక్యుమెంట్ రైటర్స్ ఉన్నారు. వారిలో కొంత మంది ఏది చెబితే దానికి రైట్ చెప్పడం రిజిస్ట్రేషన్ అధికారుల పని. ఫలానా రైటర్ నుంచి డాక్యుమెంట్ వచ్చిందంటే కనీసం దాని పూర్వపరాలు చూడకుండానే.. ఆ ల్యాండ్‌పై ఏవైనా ఇష్యూస్ ఉన్నాయా అని తెలుసుకోకుండానే సంతకం పెట్టిచ్చి ఇస్తారు. ఒక్కొక్కరు దశాబ్దాల కాలం నుంచి ఇక్కడే పాతుకుపోయి ఉన్నారు. దాంతో రిజిస్ట్రేషన్ ఆఫీసులోకి ఏ అధికారి వచ్చిన కూడా వారిని మచ్చిక చేసుకోవడం.. వారితో పర్సంటేజీ మాట్లాడుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. మరోవైపు.. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రియల్టర్లకు అడ్డాలుగా మారాయి.

## డాక్యుమెంటర్ రైటర్స్‌దే హవా..

కరీంనగర్ జిల్లా పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద పదుల సంఖ్యలో డాక్యుమెంట్ రైటర్స్ ఉన్నారు. కేవలం కరీంనగర్ నగరంలోనే కలెక్టరేట్ ఏరియాలో 30 మందికి పైగా వరకు రైటర్స్ ఉన్నారు. అలాగే తిమ్మాపూర్ పరిధిలో 15 మందికి పైగా ఉన్నారు. గంగాధరలో పది మందికి పైగా ఉన్నారు. అయితే.. ప్రతీ ఆఫీసులోనూ వీరు చెప్పిందే ఫైనల్. అలాగే.. ప్రతీ డాక్యుమెంట్ రైటర్‌తోనూ రిజిస్ట్రార్‌కు సంబంధాలు ఉన్నాయి. ప్రతీ రియల్టర్ కూడా వయా డాక్యుమెంట్ రైటర్‌తోనే రిజిస్ట్రేషన్లకు వెళ్తాడు. సబ్ రిజిస్ట్రార్ సైతం డైరెక్ట్ ఇన్వాల్వ్ కాకుండా.. డాక్యుమెంట్




రైటర్లతో నడిపిస్తాడు. ఒకవిధంగా చెప్పాలంటే.. రియల్టర్ టు సబ్ రిజిస్ట్రార్ వయా డాక్యుమెంట్ రైటర్ అన్నట్లుగా వ్యవహారం నడుస్తున్నట్లుగా తెలుస్తోంది. ఏ వ్యవహారమైనా వారిదే కీలక పాత్ర. మరోవైపు.. రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో సబ్ రిజిస్ట్రార్ల పైనా పలు ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడా వీరు చిక్కకుండా.. దొరకకుండా తమ పనులు తాము చేసుకుంటున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. ఈ డాక్యుమెంట్ రైటర్లే అంతా ముందుండి నడిపిస్తుండడంతో.. వాళ్లకు ఇచ్చే పర్సంటేజీలో ఏరియాను బట్టి రేటు.. ల్యాండ్‌ను బట్టి వ్యాల్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా జిల్లావ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రైటర్లే హవా నడిపిస్తున్నారు.

## ఎలాంటి డాక్యుమెంట్ అయినా క్లియర్ కావాల్సిందే..

చాలావరకు కిస్సాలో ఉన్న భూములను రియల్టర్లు డీల్ చేస్తుంటారు. అయితే.. వీరికి అటు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఉన్న పరిచయాలు.. డాక్యుమెంటర్లతో ఉన్న సాన్నిహిత్యంతో ఎంత కాన్ఫిడెన్షియల్ డాక్యుమెంట్ అయినా ఇట్టే క్లియర్ చేసేస్తుంటారు. ప్రతీ భూ రిజిస్ట్రేషన్ వ్యవస్థలో సబ్ రిజిస్ట్రార్ కీలకం కాబట్టి.. ఆయన ద్వారా ఎంతటి కాంప్లికేటెడ్ ల్యాండ్ అయినా క్లియర్ చేస్తారు. అయితే.. ఇందులో మరో కోణం కూడా దాగి ఉంది. ఎంతటి క్రిటికల్ ల్యాండ్ క్లియర్ కావాలన్నా దానికి కొన్ని లొసుగులు ఉంటాయి. ఆ ల్యాప్స్ అన్నీ కూడా సబ్ రిజిస్ట్రార్‌కు తెలిసే ఉంటాయి. వారు ఇచ్చిన సలహా, సూచనల మేరకు డాక్యుమెంట్ తయారు చేయిస్తుంటారు. వారి కనుసన్నల్లోనే అలాంటి డాక్యుమెంట్లకు క్లియరెన్స్ లభిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. కోట్ల విలువైన భూములను తక్కువ రేటు మార్కెట్ వ్యాల్యూ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేస్తుంటారని సమాచారం.

## రాజకీయ నాయకులకు గ్రీన్ కార్పెట్

ఏ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లినా అక్కడి సిబ్బంది పార్టీలకతీతంగా లీడర్లకు పెద్దపీట వేస్తుంటారు. కొంచెం తెల్ల బట్టలు వసుకొని వచ్చినా వారికే ప్రాధాన్యం ఇస్తారు. ఇక అధికార పార్టీకి చెందిన పలువురు లీడర్లు గత పదేళ్లలో ఎన్నో అక్రమాలకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే.. వీరి అక్రమాల వెనుక ఇటు డాక్యుమెంట్ రైటర్లు, అటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సిబ్బంది సహకారం చాలా వరకు ఉందనేది ఓపెన్ టాక్. రిజిస్ట్రేషన్ పనిమీద సామాన్య జనం ఉదయం ఆఫీసుకు వస్తే సాయంత్రం వరకు కూడా ఆ పని కాదు. కానీ.. ఈ పొలిటికల్ లీడర్లు ఎలాంటి డాక్యుమెంట్ తీసుకొచ్చినా ఆ పని కేవలం అరగంటలోనే పూర్తవుతుందనేది బహిరంగ రహస్యం. అందులోనూ.. గత ప్రభుత్వం హయాంలో ప్రజాప్రతినిధులుగా ఉన్న చోటామోటా లీడర్లను మొదలుకొని జిల్లాస్థాయి లీడర్లకు ఇలాంటి ఇంపార్టెన్స్ ఎక్కువగా ఇచ్చినట్లు సమాచారం. సారొచ్చారంటూ సాదరంగా ఆహ్వానిస్తూ.. వాళ్ల డాక్యుమెంట్‌ను క్షణాల్లో క్లియర్ చేసేస్తున్నారు.

## రియల్టర్లకు కేరాఫ్‌గా రిజిస్ట్రేషన్ ఆఫీసులు..

రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయాలు రియల్లర్లకు అడ్డాలుగా మారాయి. అక్కడి నుంచే తమ దందాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వీరికి రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని కొంతమంది సిబ్బంది పూర్తిగా సహకరిస్తున్నారు. ఆ సిబ్బందిని వాడుకొని లిటిగేషన్ భూములకు సైతం క్లియరెన్స్ సాధిస్తున్నారని టాక్. అందుకే వీరి దందాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. అంతేకాదు.. అధికారులకు వీరు వసూల్ రాజాలుగా మెదులుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. వారిని వాడుకుంటూ వీరు కూడా పెద్ద ఎత్తున వెనుకేసుకుంటున్నారనే ప్రచారం ఉంది. కార్యాలయాల్లోని ప్రభుత్వ ఉద్యోగుల విధులను సైతం వీరే నిర్వహిస్తుంటారనే ఆరోపణలున్నాయి. వివాదంలో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌లు కూడా వీరి చేతిలోకి వెళితే పని అయిపోయినట్లే అనే ప్రచారం జరుగుతోంది. ఆస్తుల విలువను బట్టి వసూల్ చేసి రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను సులువుగా పూర్తిచేసి పెడతారని సమాచారం. వీరికి డాక్యుమెంట్ రైటర్లు పూర్తిగా సహకరిస్తున్నారు.

## పైసలు ముడితేనే ఫైలు కదిలేది..

కరీంనగర్ జిల్లాలో ప్రధానంగా కరీంనగర్, తిమ్మాపూర్, గంగాధరలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో నిత్యం పదుల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. ప్రధానంగా కరీంనగర్, తిమ్మాపూర్ పరిధిలో కోట్ల టర్నోవర్ నడుస్తుంటుంది. సాధారణంగా రాష్ట్ర ఆదాయంలో రిజిస్ట్రేషన్ కీలకం. కోట్ల ఖజానా గవర్నమెంటుకు వస్తోంది. కేవలం ఒక్క కరీంనగర్ కార్యాలయం నుంచే ప్రభుత్వానికి నెలకు రూ.200 కోట్ల ఆదాయం సమకూరుతోంది. అయితే.. అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కావడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అన్నీ సక్రమంగా ఉన్నా.. ఏదో ఒక తిరకాసు పెడుతూ రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు, కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లు అయితే ఏకంగా రూ.50 వేలకు పైగా దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతోపాటు ఎస్ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతున్నదనే టాక్ వినిపిస్తోంది. రూ.7 లక్షల వ్యాల్యూ ఉన్న భూమిని డాక్యుమెంట్ చేయాలన్నా.. మినిమం కమీషన్ ఆఫీసుల్లో ముట్టజెప్పాల్సిన పరిస్థితి ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ డబ్బులను సైతం పలువురు కీలక సిబ్బందికి షేరింగ్ ఉంటున్నట్లు సమాచారం. ఇలా రోజూ లక్షకు పైగా డబ్బులు సంపాదిస్తున్నట్లు సమాచారం.

# క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో జూన్ 5 నుంచి 7 వరకు జరిగే ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ కు ఎంపికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడాకారులు వెళుతున్న వాహనంకు వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉదయం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. జిల్లాలో మాస్టర్ అథ్లెట్స్ అంతర్జాతీయ క్రీడల్లో పాలుపంచుకోవడం అభినందనీయం అని కొనియాడారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తిని నిజజీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యం గా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకో గలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ కార్యదర్శి గొట్టెముక్కల శేఖర్ , జాయింట్ సెక్రెటరీ చింతలపల్లి మునిందర్ రెడ్డి పెద్దపల్లి కార్యదర్శి కె .మహేందర్ రెడ్డి అథ్లెట్స్ కమఠం రామాను జమ్మ, నాయిని శంకర్ అబ్దుల్ పఠాన్ లక్ష్మణ్, కమల్ జవ్వాజి లక్ష్మణ్ పాల్గొన్నారు.



## చరిత్రలో ఈరోజు (మే 31 శుక్రవారం)

**సంఘటనలు**

**526:** టర్కీలో సంభవించిన భయంకరమైన భూకంపం 2,50,000 మందిని పొట్టనబెట్టుకుంది.
**1970:** ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు మెక్సికోలో ప్రారంభమయ్యాయి.
**1986:** ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు మెక్సికోలో ప్రారంభమయ్యాయి.
2002: దక్షిణ కొరియా, జపాన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ కప్ సాకర్ పోటీలు ప్రారంభమయ్యాయి.

**జననాలు**

**1725:** మరాఠా రాజ్య రక్షణకు, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడిన ధీర వనిత అహల్యా బాయి హెూల్కర్ జననం (మ.1795).
**1911:** మారిస్ అలైస్, ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత (మ.2010).
**1930:** సుప్రసిద్ధ అమెరికన్ నటుడు, దర్శకుడు క్లింట్ ఈస్ట్‌వుడ్ జననం.
1942: ఘట్టమనేని కృష్ణ, సినిమా నటుడు, నృత్య కళాకారుడు, దర్శకుడు, నిర్మాత, భారత పార్లమెంటు సభ్యుడు.

**మరణాలు**

**1964:** దువ్వూరి సుబ్బమ్మ, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళిన మొట్టమెదటి ఆంధ్ర మహిళ. సమాజసేవిక, స్త్రీ జనోద్ధరణకు కృషి చేసిన మహిళ. (జ.1880).
**1985:** సముద్రాల రామానుజాచార్య, సముద్రాల జూనియర్ గా పేరొందిన తెలుగు సినిమా రచయిత (జ.1923).

**జాతీయ / అంతర్జాతీయ దినోత్సవాలు**
ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం.

## తెలుసుకుందాం

### చాలా రకాల చెట్లు రుతువుల్ని బట్టే కాయలు కాస్తాయెందుకు?

భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతోందని చదువుకుని ఉంటారు. సూర్యుడి చుట్టూ తిరిగే కక్ష్యామార్గానికి భూమి అక్షం లంబంగా కాకుండా, కొంచెం ఒరిగినట్టు ఉండడం వల్లనే భూమిపై రుతువులు ఏర్పడుతున్నాయని కూడా తెలిసిందే. ఇందువల్లనే ఏడాది మొత్తాన్ని పరిశీలిస్తే భూమిపై ఏ ప్రాంతంలోనూ సూర్యరశ్మి తీవ్రత ఒకే విధంగా ఉండదు. పైగా భూమి దీర్ఘవృత్తాకార మార్గంలో సూర్యుడి చుట్టూ తిరుగుతూ ఉంటుంది. అంటే ఏడాదిలో కొంతకాలం సూర్యుడికి దగ్గరగా, మరి కొంత కాలం దూరంగా భూమి ఉంటుంది. ఈ రెండు కారణాల సమష్టి ఫలితమే భూమిపై కొన్ని ప్రాంతాల్లో రుతువులకు పునాది. చాలా చెట్లు వేసవి కాలానికి ముందే చిగురు తొడిగి మొగ్గలు వేసి పుష్పాలుగా వికసించి, పరాగసంపర్కం ద్వారా కాయలు, పండ్లుగా రూపాంతరం చెందుతాయి. ఈ దశలన్నింటికీ వాతావరణ ఉష్ణోగ్రత, గాలిలో తేమ, సూర్యరశ్మి అనుకూలత మొదల్కెన కారణాలు అనువుగా ఉంటాయి. మండు వేసవిలో నీటి కొరత ఏర్పడి కిరణజన్య సంయోగ క్రియ సజావుగా సాగదు. అందుకే కొన్ని చెట్లు తమకి అనుకూలమైన సమయాల్లోనే ఫలాలను ఇస్తుంటాయి.

(సేకరణ : బూట్ల సూర్య ప్రకాష్, బెజ్జంకి)

# బీర్ బనేగా నయా దందా

**బీరు బాబుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్నా బెల్టు షాపులు**

**ఒక్కో బీరుకు 50 నుండి 80 వసూలు**

**ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్న బెల్ట్ షాపుల యజమానులు**

**చూసీచూడనట్లు వవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ..?**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** తెలంగాణ రాష్ట్రంలో మందుబాబుల కష్టాలు అంతా ఇంతా కాదు అందులో బీరువాబుల కష్టాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. రామడుగు మండలంలో దాదాపుగా 20 నుండి 30 బెల్ట్ షాపులు ఉన్నాయంటే వారి దందా అంతా ఇంతా కాదు. అంటే గ్రామాలు మద్యం భక్తులు జోగుతున్నట్లు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. అలాగే వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపుల నిర్వాహకులతో కుమ్మక్కు అయ్యారని మందుబాబులు చెప్పకనే చెబుతున్నారు. ఉదయం సరుకు రాగానే వైన్ షాప్ వద్దకు బెల్టు షాపుల యజమానులు వచ్చి కాటన్లకొద్దీ బీర్లను తీసుకెళ్లడంతో వైన్ షాపులలో మధ్యాహ్నానికి నో స్టాక్ బీర్ అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు మందుబాబుల అవసరాలను ఆసరాగా తీసుకొని ఒక్కో బీరుకు 50 నుండి 80 రూపాయల వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. వీకెండ్ వస్తే చాలు మందు బాబుల అవసరాలను ఆసరాగా తీసుకొని రామడుగు మండలంలోని బెట్టు షాపుల యజమానులు వారి అవసరాల నిమిత్తం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి .దీనికి తోడు ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపు యజమానులతో కుమ్మక్కయ్యారని మండలంలో ప్రజలు కోడైకూస్తున్నారు.

**బెల్ట్ షాపులు నడుస్తున్నాయా..?**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వం మత్తుకు బానిసై కుటుంబాలు రోడ్డు పాలు కాకుండా ప్రతిష్టాత్మకంగా కట్టుదిడ్డమైన రూల్స్ తో బెల్ట్ షాపులను ఎక్కడికి అక్కడ కట్టడి చేయాలన్న నిర్ణయాన్ని అమలు చేయడంతో రామడుగు మండలంలో సంబంధిత అధికారులు నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకున్నారే తప్ప కొన్ని మేజర్ గ్రామాలలో బెల్ట్ షాపుల యజమానులు ఎక్సైజ్ అధికారులతో చేతులు కలిపి బిజినెస్ ను మూడు పువ్వులు ఆరు కాయలుగా ముందుండి నడిపిస్తున్నారని మండలంలో మహిళా సంఘాలు ఎక్సైజ్ అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. అంతేకాకుండా ఎలక్షన్లు వస్తే చాలు ఎనీ టైం మందు అనే నినాదాలతో మందు బాబుల అవసరాలను అవసరాగా తీసుకొని కొందరు బెల్టు షాపుల యజమానులు 24 గంటల మందు సప్లై చేస్తున్నట్లు ఆరోపణలు కనిపిస్తున్నాయి. మరి దీనిని కట్టడి చేయాల్సిన అధికారులే కమిషన్లు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా...? లేక స్థానిక పోలీసులు బెల్టు షాపు యజమానులతో కుమ్మక్కై చర్యలు తీసుకోవడం లేదా? అని మండలంలో మహిళా మణులు పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు. మరి దీనిపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో లేక ఏదో చేస్తున్నాములే అని తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారా అని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బెల్ట్ షాపులను తొలగించి యజమానులపై కేసు నమోదు చేయాలని మహిళా మణులు కోరుతున్నారు.

**ప్రశ్నించిన వారిపై బెదిరింపులు**

బెల్ట్ షాపుల యజమానులు నిర్వహించేదే ఇల్లీగల్ దందా అందులో ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని కొందరు చెబుతున్నారు. ఎవరికి చెప్పుకుంటావో నీ దిక్కున చోట చెప్పుకో అని చట్టం మా చుట్టమే అని అనడం పలు అనుమానాలకు దారితీస్తోంది. వారి బెదిరింపుల వెనుక సంబంధిత అధికారులు అండ ఉన్నదా..? లేక ప్రజాప్రతినిధులే ముందుండి నడిపిస్తున్నారా అని అంత చిక్కడం లేదు. మరి ఇప్పటికైనా బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కుటుంబాలను రోడ్డుపై పడకుండా పచ్చని సంసారంలో మద్యం చిచ్చు పెట్టకుండా కాపాడాలని ప్రభుత్వానికి మండల ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీకి నీళ్లివ్వం

**ఏకమవుతున్న తోటపల్లి చెరువు రైతన్నలు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** నర్సింహులపల్లి శివారు ప్రాంతంలో, తిమ్మాయపల్లి, గుగ్గిళ్ళ గ్రామాల సరిహద్దుల్లో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీలకు తోటపల్లి చెరువులో నుండి ఎట్టి పరిస్థితుల్లో కూడా నీరు ఇవ్వబోమని పలువురు రైతులు తీర్మానించారు. తామంతా కలిసి ప్రతి రోజూ 15 లక్షల లీటర్ల నీటిని ఆ ఫ్యాక్టరీలకు ఇచ్చినట్లయితే తమ పొలాలకు సాగునీరు ఎలా అని, జనవరి నుండి తమకు సాగునీరు ఉండదని వర్షాకాలం పంట మాత్రమే పండించుకోనే రోజులు వస్తాయని యాసంగి పంటను వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు ఇథనాల్ ఫ్యాక్టరీలకు నీటిని ఇవ్వమని, త్వరలోనే రైతులచే ఒక కమిటీని ఏర్పాటు చేసుకుంటున్నామని, తన పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని ఒక రైతు తెలంగాణ క్యాపిటల్ న్యూస్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తోటపల్లి ఆన్లైన్ బ్యాలెన్స్ రిజర్వాయర్ నీటి నిలువ సామర్థ్యం 0.32 టీఎంసీ లు. 36 కిలోమీటర్ల మేర మధ్య మానేరు నుండి కాలువల నిర్మాణం చేపట్టి నారు. సాగునీరు ఆయకట్టు కింద 3,088 ఎకరాలు ఉంటుంది. 19 వేల ఎకరాలకు కాలువల ద్వారా తాగునీరు అందుతుంది. తోటపల్లి చెరువు ద్వారా బెజ్జంకి, కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం, తిమ్మాపూర్, చిగురుమామిడి మండలాల్లోని పలువురు రైతన్నలు లబ్ధి పొందుతున్నారు. దీనితో పాటుగా మూడు జిల్లాల్లో 1.20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిం చే హుస్నాబాద్ లోని గౌరవెల్లి జలాశయానికి కాలువలు ఆక్విడెక్టుల ద్వారా తోటపల్లి చెరువు నుండి సాగునీటి సరఫరా అవుతుంది. ఇదంతా బాగానే ఉన్నా తోటపల్లి చెరువులోని నీటిపై ఇథనాల్ యాజ మాన్యాల కన్ను పడింది. తోటపల్లి చెరువు నుండి పెద్దపెద్ద పైప్ లైన్ల ద్వారా నరసింహులపల్లి ఫ్యాక్టరీకి ఐదు లక్షల నీరు, గుగ్గిళ్ళ, తిమ్మాపూర్‌లలోని ఫ్యాక్టరీ కి పది లక్షల లీటర్ల నీరు ప్రతిరోజు అవసరంగా ఉంటుంది.



ఎన్ని బోర్లు వేసినా అంత నీరు దొరకదని, ఖర్చు కూడా ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నదని, ఆ ఫ్యాక్టరీల వారు తోటపల్లి చెరువులోని నీటిని ఇథనాల్ ఫ్యాక్టరీల యాజమాన్యం తరలించడానికి దొడ్డిదారిన అనుమతులను తెచ్చుకున్నట్లు తెలిసిం ది. ఈ విషయాన్ని తెలుసుకున్న తోటపల్లి చెరువు ద్వారా సాగునీటితో లబ్ధి పొందుతున్న పలువురు రైతులు, ఎట్టి పరిస్థితుల్లో కూడా తాము ఆ ఫ్యాక్టరీ లకు ప్రతి రోజు 15 లక్షల నీటిని ఇవ్వలేమని తేల్చి చెప్తూ, ఒకవేళ పనులు ప్రారంభిస్తే వాటిని అడ్డుకో వాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలియ వచ్చింది.



## కొండగట్టులో హనుమాన్ జయంతి ఉత్సవాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కొండగట్టు:** తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీక్ష విరమణ కోసం హనుమాన్ మాలధారులు, భక్తులు భారీగా తరలివస్తుండటంతో.. రామనామస్మరణలో కొండగట్టు మారుమోగిపోతోంది. కొండపైకి చేరేందుకు ఆర్టీసీ 4 ఉచిత బస్సులు నడుపుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, చలువపందిళ్లు ఏర్పాటు చేశారు.





# ఎండలు బాబోయ్ జాగ్రత్త

### వాతావరణ శాఖ హైఅలెర్ట్

### ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల నుండి 55 వరకు పెరిగే ఛాన్స్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** రాబోయే నాలుగైదు రోజులు ఎండలు మరింత ముదిరే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. 31వ తారీఖు నుండి జూన్ 4వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రజలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఓపెన్ స్కై కింద బయటకు వెళ్లవద్దని సూచించింది.ఎండల తీవ్రత వల్ల ఎండ దెబ్బ తగిలిన వ్యక్తి కి అకస్మాత్తుగా ఊపిరాడకుండా ఉండి అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని కోరారు.మొబైల్ వాడకాన్ని తగ్గించాలని లేనిచో పేలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రజలు ఎక్కువగా పెరుగు,మజ్జిగ,జ్యూసులు ,ద్రవ పదార్థాలు తీసుకోవాలని నీరు ఎక్కువగా త్రాగాలని సూచించారు.క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి వాతావరణం లో పెను మార్పులు సంభవించి అవకాశాలు ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా కార్ల నుండి గ్యాస్ కంటెంట్, లైటర్ లు, కార్బోనేటెడ్ పానీయాలు పెర్ఫ్యూమ్ లు ఉంచకూడదని తెలిపారు.కార్లలో ఇంధన ట్యాంకు లను పూర్తిగా నింపవద్దని, కారు టైర్ల లో గాలి ఎక్కువ నింపకూడదన్నారు.గ్యాస్ సిలిండర్ లను సూర్యరశ్మి తగిలే చోట ఉంచవద్దని,ఇంట్లో ఎయిర్ కూలర్ లను వాడేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి 30 నిమిషాలు ఏ సి లకు విశ్రాంతి ఇవ్వాలని, గది ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల వద్ద ఉండేటట్లు చూసుకోవాలనిఆపరేట్ చేయాలని తెలిపారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ డిఫెన్స్ వారు సమాచారం తెలియజేసింది.

## జూన్ సెకండ్ వీక్‌లో టీచర్ల ప్రమోషన్లు?

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, హైదరాబాద్:** టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను జూన్ రెండో వారంలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. పెండింగ్‌లో ఉన్న పండిట్, పీఈటీలకూ బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వాలని యోచిస్తోంది. ఎన్నికల కోడ్ ముగియగానే ఈ ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాదాపు 60 వేల మంది టీచర్లు ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశం ఉంది. టెట్ అర్హతతో సంబంధం లేకుండానే పదోన్నతులు కల్పించాలని హైకోర్టు ఇప్పటికే ఉత్తర్వులిచ్చింది.



TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com



# అందాలతో మత్తెక్కిస్తున్న ప్రియాంక

ప్రియాంక ఎం జైన్ పర్పుల్ చీరలో తన సొగసు మరియు అందాలను ప్రదర్శిస్తూ వర్షంలో అద్భుతమైన ఫోటోషూట్‌తో మరోసారి తన అభిమానులను ఆకర్షించింది. ఈ నటి చీరను మ్యాచింగ్ స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో జత చేసింది, సంప్రదాయ దుస్తులకు ఆధునికతను జోడించింది. తన జుట్టులో, చెవికి వెనుకవైపు, మరియు వేలులో మరొక పువ్వుతో అలంకరించబడిన ప్రియాంక ఆకర్షణ మరియు అధునాతన తను ప్రసరింపజేసింది. పింక్ లిప్‌స్టిక్, సూక్ష్మమైన మేకప్ మరియు పింక్ ఐలైనర్‌తో ఆమె మేకప్ పాయింట్‌లో ఉంది, అది ఆమె కళ్ళను హైలైట్ చేసింది, ఆమె చాలా సెక్సీగా కనిపించింది.

cinema